RNI No. APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 17 Issue No. 4 Monthly April 2020 ISSN No. : 2456-4702 Rs. : 15/-



## పాకాల యశోదారెడ్డి

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు



# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

**Vol. 17 - Issue. 4 - April 2020 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-**

## EDITORIAL BOARD

*Chief Editor*
**PITTA SANTHI**
***M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),(Ph.D).,***
**C/o. Dr. Busi Venkataswamy**
Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

## ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
   Dept. of Telugu,
   Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
   Dept. of Telugu,
   Sri Padmavathi Mahila University,
   Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
   Dept. of Telugu, Faculty of Arts,
   Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
   HOD & Research Guide, Dept. of Telugu
   PAS College, Pedanandipadu.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
   Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Ponnama Reddy Kumari Neeraja** M.A., Ph.D.
   HOD, Dept. of Telugu,
   Govt. Degree College, Puttur, Chittor Dist.

## ASSOCIATE EDITORS

1. **Dr.N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
   Asst. Professor,
   Dept. of Telugu & Comparative Literature,
   Sri Krishna Deva Raya University,
   Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
   HOD, Dept. of Telugu,
   Madras University,
   CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
   Asst. Professor, Dept.of Hindi,
   Moulana Azad National Urdu University,
   HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
   Board of Studies Chairman,
   Telangana University, Dichpally,
   Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
   Dept. of Telugu & O.L.,
   Acharya Nagarjuna University,
   Nagarjuna Nagar, Guntur District.
6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
   Associate Professor, Dept. of Telugu,
   Kakatiya University, Warangal District.
   Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr. D.ESWARA RAO,** M.A.,
Principal,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

14. **Dr. K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu, C.R. Reddy College,
West Godavari District. A.P.

15. **Dr. G. Swarnalatha,** M.A., PhD.
Asst. Proffesor, Dept. of Telugu,
Govt. Women's College (A), Guntur.

16. **Dr. V. Naga Rajyalakshmi,** M.A., PhD.
Rt Principal,Govt .Degree College,
Chebrole , Guntur, A.P.

17. **Dr. Guntupalli Gowri,** M.A., PhD.
Dept. of Telugu,
Govt. College for Women, Guntur - 522 002.

18. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
S.S.N. College, Narasaraopet - 522 601.

19. **Dr. K. Pushpamma,** M.A., PhD.
HOD, Dept. of Telugu,
SVRM College,
Nagaram - 522 035.

20. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Andhra University, Visakhapathan.

21. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

22. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, Nellore.

23. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

24. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

25. **Dr. M. Prasad,** M.A., M.A.(San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

26. **Dr. V. Triveni**
Head & Assistant Professor,
Dept. of Telugu Studies,
Telangana University, Dichpally, Nizamabad.

27. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

**LEGALADVISER**

**Dr. A. GURAVAIAH**, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

# పాకాల యశోదారెడ్డి

తెలుగు మాండలిక పద సంపదకు, పరిరక్షణకు ఎనలేని సేవలందించిన విదూషీమణి పాకాల యశోదారెడ్డి, అధికార భాషా సంఘం అధ్యక్షురాలిగా పనిచేసిన ఏకైక మహిళ. 1955లో హైదరాబాద్ ఉమెన్స్ కళాశాలలో తెలుగు ఉపన్యాసకురాలిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన ఆమె సంస్కృతం, జర్మన్ భాషలను కూడా అధ్యయనం చేశారు. తెలుగులో 'హరివంశములు' అంశంపై పరిశోధన చేసి 1969లో డాక్టరేట్ పట్టాను పొందారు.

తన పన్నెండవ ఏట నుండి రచనలు ప్రారంభించిన ఆమె సుమారు వందకు పైగా కథలు వ్రాసినా 63 మాత్రమే పుస్తకరూపంలో వచ్చినవి. ఈమె ప్రచురించిన మూడు కథా సంపుటాల్లో మావూరి ముచ్చట్లు (1973), కథా సంపుటి 1920-40 నాటి తెలంగాణ గ్రామీణ జీవన విధానాన్ని చిత్రీకరిస్తే, ఎచ్చమ్మ కథలు (1999) 1950 - 70 నాటి తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు. ధర్మశాల (2000) కథా సంపుటి 1980 - 90 నాటికి తెలంగాణాలో వచ్చిన మార్పులకు దర్పణం. ఈ మూడు కథా సంపుటాల్లో ఈమె తెలంగాణ భాషను, యాసను, సంస్కృతిని, సామాజిక జీవితాన్ని అక్షరబద్ధం చేశారు. 'మావూరి ముచ్చట్లు', 'ఎచ్చమ్మ కథలు' పాలమూరు జిల్లా మాండలికంలో వ్రాస్తే ధర్మశాల కథా సంపుటిని మాత్రం వ్యవహారిక తెలుగులో వ్రాశారు.

నవల, కథ, కవిత, వ్యాసం తదితర ప్రక్రియల్లో సాగిన ఆమె రచనా వ్యాసాంగం తెలుగు సాహిత్య లోకంలో ఆమెకు ప్రత్యేక స్థానాన్ని సంపాదించి పెట్టాయి. 'మూసీ', 'పరిశోధన', 'ఆంధ్రప్రదేశ్', 'జాగృతి', 'నా తెలంగాణ' వంటి పత్రికల్లో ఆమె రాసిన వందలాది పరిశోధనాత్మక వ్యాసాలు ప్రచురితమయ్యాయి.

1949 - 50 ప్రాంతంలో దక్కన్ రేడియోలో మాండలిక భాషలో మొట్టమొదటి కథలు, సంభాషణలు, పిల్లల నాటికలు ప్రారంభించిన ఘనత ఆమెకే దక్కింది. ఈమె గొప్ప రచయితే కాకుండా గొప్ప వక్తగా కూడా పండితులచే ప్రశంసలు అందుకున్నారు.

ప్రశంసలు, విమర్శలతోపాటు అనేక విశిష్ట పురస్కారాల్ని పొందిన ఈమె రాష్ట్ర సాహిత్య అకాడమి నుంచి 'ఉత్తమ రచయిత్రి' పురస్కారం కూడా అందుకున్నారు. ఆగ్రా విశ్వవిద్యాలయం నుంచి 'డి.లిట్' గౌరవ పట్టాను కూడా పొందారు.

వృత్తి, ప్రవృత్తి సాహితీ రచనలోనే సాగించి, గొప్ప వక్తగా, సాహితీవేత్తగా, విమర్శకురాలిగా ప్రత్యేకమైన శైలితో నిష్కర్షగా మాట్లాడే వ్యక్తిత్వం గల ధీర వనిత యశోదారెడ్డి. తెలంగాణ మాండలికాన్ని ఎలుగెత్తి చాటి, తెలంగాణ సామాజిక, సాంస్కృతికతను సజీవంగా తన రచనల్లో చిత్రించి, తెలుగుభాషను సజీవ భాషగా భావితరాలకు అందించిన విశిష్ట ప్రతిభావంతురాలు.

\- సంపాదకవర్గం

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | అంతర్జాలంలో తెలుగు పుస్తకాల సమాచారం | - డా॥. వెంకటరామయ్య గంపా | 5 |
| 2. | జానసద సాహిత్యం - స్త్రీల హక్కులు | - డా॥. దాసర విజయకుమారి | 10 |
| 3. | రంగనాయకమ్మగారి జానకి విముక్తి నవల -స్వేచ్ఛ... | - డా॥. కె. జ్యోతిలక్ష్మి | 15 |
| 4. | పద్య కవిత్వం - వ్యక్తిత్వ వికాసం | - కె. ఉదయలక్ష్మి | 20 |
| 5. | శ్రీ పోతులూరి వీరబ్రహ్మం గారి సంఘసంస్కరణా దృక్పథం | - బి. చంద్రశేఖర్ | 23 |
| 6. | సీమాంధ్ర కవుల తెలంగానం | - జె. శంకర్ | 31 |
| 7. | జానపద కథాగేయం - వర్గీకరణ | - గుర్జకుంట స్వరాజ్ | 35 |
| 8. | దాశరథి రంగాచార్య - చిల్లర దేవుళ్ళు | - భూక్య నరేందర్ | 37 |
| 9. | తెలుగు నాటక సాహిత్యం | - సూరేపల్లి పద్మావతి | 41 |
| 10. | గురజాడ డైరీలు - భాషా విశేషాలు | - డా॥. శిరీష ఈడ్పుగంటి | 47 |
| 11. | ప్రాచీన సాహిత్యంలో తెలుగు | - జి. శ్రీమతి | 52 |
| 12. | ప్రపంచీకరణ నేపథ్యంలో స్థానిక భాషలు | - డా॥. పి.ఎ. సత్యనారాయణ | 55 |
| 13. | గిరిజనుల సంస్కృతి - గిరిజనుల మూఢనమ్మకాలు | - ఆవుల బాలస్వామి | 58 |
| 14. | రేచర్ల సర్వజ్ఞ సింగభూపాలుడు (ద్వితీయ) - సాహిత్య సేవ | - డా॥. ఇడికోజు శ్రీనివాసాచారి | 61 |
| 15. | కవితాలోకపు (కవి) విమర్శకుడు - ఎస్వీడీ | - కూకట్ల హనుమంతరావు | 66 |
| 16. | పాపసాబు మాట పైడిమూట - విశ్లేషణ | - డా॥. పఠాన్ ఖాసిం ఖాన్ | 69 |
| 17. | జి.ఎస్.మోహన్ 'నిప్పుకణిక' కవితావిష్కరణ | - డా॥. కె. లక్ష్మణ | 72 |
| 18. | తెలుగు సాహిత్యవనంలో - భావకవిత్వ పరిమళం | - డా॥ వి. శివనాగార్జున రెడ్డి | 79 |
| 19. | భాషలో అన్యదేశ్యములు - ఆవశ్యకత | - కోట కామేశ్వరరావు | 83 |
| 20. | స్త్రీ విద్యవికాసంలో సవాళ్ళు మరియు పరిష్కారాలు | - డా॥. వై. లలిత కుమారి | 88 |
| 21. | చేతనావర్త కవిత్వం | - డా॥. పంతంగి వెంకటేశ్వర్లు | 91 |
| 22. | సినిమాకథ ! | - ఆబోతుల శ్రీనివాసరావు | 96 |
| 23. | తెలుగులో శిష్ట, జానపద సాహిత్యాలు | - డా॥. కె.వి.యన్.డి. వరప్రసాద్ | 102 |
| 24. | స్త్రీ జనాభ్యుదయం వీరేశలింగం కృషి | - ఆచార్య రంకిరెడ్డి రామమోహనరావు | 106 |
| 25. | భండారు అచ్చమాంబ కథలు : చారిత్రక నేపథ్యం | - డాక్టర్ షేఖ్ మహబూబ్ బాషా | 109 |
| 26. | నన్నెచోడుని కుమారసంభవము - కావ్య నిర్మాణదక్షత | - డా॥. ఏటూరు జ్యోతి | 118 |
| 27. | బంజారా సమాజం, వివాహ వ్యవస్థ - ఒక పరిశీలన | - డా॥. నెహ్రూనాయక్ | 121 |
| 28. | అస్తిత్వాన్ని గొంతుక చేసుకున్న 'బల్దేర్‌బండి' | - డా॥. జరుపుల రమేష్ | 124 |
| 29. | మైనాదేవి - కావ్య పరామర్శ | - డా॥. దోనెపూడి రామాంజనేయశర్మ | 128 |
| 30. | దర్శకుడి పరిణామక్రమం - ఒక పరిశీలన | - శివప్రసాద్ తూము | 133 |
| 31. | తెలంగాణ ప్రత్యేక కళారూపం 'బుఱ్ఱకథ' | - డా॥. ఎ. వెంకట్రామిరెడ్డి | 138 |
| 32. | సంజీవ్ దేవ్ కవితలు | - కొమ్ము లలిత కుమారి | 141 |
| 33. | ప్రాంచీల బూచి బుస్సీ' చారిత్రక నవల - సామాజిక పరిస్థితులు | - చిగురుపాటి మస్తాన్‌రావు | 145 |
| 34. | Artistic Influences on the Films of Srijit Mukherjee | - *Dr. Sudarshan Yadav &* | 148 |
| 35. | "Blurring Zones of Genres in Folk and Folk Theater of Andhra Pradesh and Telangana" | - Dr. Govindaraju Bharadwaza | 155 |

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253



UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# అస్తిత్వాన్ని గొంతుక చేసుకున్న 'బల్దేర్‌బండి'

- డా॥. జరుపుల రమేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు శాఖాధిపతి, ఎస్.ఆర్. & బి.జి.యన్.ఆర్.
ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి), ఖమ్మం.

కవిత్వమంటే ఉద్విగ్న మానసిక స్థితికి అక్షరరూపం, భావోద్వేగాలకు అభివ్యక్తిరూపం మాత్రమే కాదు. అది ఒక ప్రత్యేక జీవితానుభవ పరిణామం. ఒక నిర్దిష్ట సందర్భం. ఒక చరిత్ర కూడా. అవి కవిత్వానికి లోతును, పదునును, దృక్పథాన్ని ఇస్తాయి. రమేష్ కార్తీక్ నాయక్ కవిత్వంలో మానసిక స్థితి, భావోద్వేగాలు, లోతు, దృక్పథ బలం ఉన్నాయి.

"రమేష్ కార్తీక్ ఇరవై ఏళ్ళు దాటని కుర్రాడు. అతని చిరునవ్వులో, ఆత్మీయతలో స్వచ్ఛత వుంది. నిష్క ల్మషత్వం ఉంది. అదంతా అతని కవిత్వంలోనూ వుంది. ప్రపంచంలోని ప్రతిభావంతులైనవాళ్ళ కవిత్వాన్ని, ఇతర రచనల్ని అతను ఆస్వాదించాడు. ఈ క్రమంలో అతని రూపకాలు, ఉపమానాలు, వాక్యవిన్యాసాలు వింత సొయగాల్తో మనల్ని తాకుతాయి. ఒక్కోసారి సరళంగా, ఒక్కోసారి సంక్లిష్టంగా అతని పదచిత్రాలు, భావచిత్రాలు వుంటాయి. అంతర్గత సంగీతం అలరించినా అన్వయ క్లిష్టత కొన్నిసార్లు కనిపిస్తుంద"ని సౌభాగ్య అభిప్రాయ పడ్డారు.

"నిజానికి గిరిజనుల గురించి రాయవలసింది కవులూ, రచయితలూను. కాని దాదాపుగా వాళ్ళంతా గిరిజనేతర సమాజాల నుంచే వచ్చినందువల్లా, వారికి గిరిజన ప్రాంతాల గురించి ఏమీ తెలియనందువల్లా సాహిత్యంలో గిరిజనుల ప్రస్తావనగానీ, గిరిజన జీవితచిత్రణ గానీ చెప్పుకోవలసినంత స్థాయిలో కనిపించవు. గత అర్థశతాబ్దం పాటు గిరిజన ప్రాంతాల్లో వేళ్ళూనుకున్న విప్లవోద్యమం నుంచి వచ్చిన సాహిత్యంలో కూడా గిరిజనుల గురించి కొత్తగా తెలుసుకోవలసిందీ, నేర్చుకోవలసిందీ నాకైతే ఏమీకనిపించలేద" ని వాడ్రేవు చినవీరభద్రుడు ఒక సందర్భంలో అభిప్రాయపడ్డాడు.

రమేష్ కార్తీక్ గిరిజన కుటుంబంలో పుట్టిన వ్యక్తి. వయసు చిన్నదే అయినా, చూసిన జీవితాలు ఎన్నో. నిత్యం తండాలలో జరిగే వాటిని, పూర్వం తాతలు జీవించిన జీవితాలను, తాను జీవిస్తున్న జీవితానికి మధ్య వారధిని పరిశీలించి వాటిని బల్దేర్ బండి పేరుతో కవిత్వ పుస్తకాన్ని తీసుకోరావడం జరిగింది. వాటిని ఈ ప్రపంచీ కరణ ప్రభావంలో 'నిన్న నేడు రేపు' అనే కోణంలో పరిశీలించాల్సిన అవసరం ఉంది.

చదువు సంధ్యలకు దీర్ఘకాలం దూరంగా ఉండి తమ పూర్వీకులు ఇచ్చిన సాహిత్య సంస్కృతిక కళారూపాలను వారసత్వ సంపదగా స్వీకరించి వాటిని నిలుపుకోలేక కోల్పోయిన పరిస్థితే గిరిజన జీవితాల్లో కనిపిస్తుంది.

ప్రపంచంలో ఆఫ్రికా, ఇరాక్, కొరియా, శ్రీలంక మొదలైన దేశాలలో గిరిజనులు జీవితాల గురించి కొంత పరిశోధన విస్తృతస్థాయిలో జరుగుతుంది. ఇటీవల కాలంలో యునెస్కో వారి అభిప్రాయం ప్రకారం గిరిజన భాషలు అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నాయని హెచ్చరించింది. వాటిని రక్షించుకోవల్సిన అవసరం ఉం దని, సమాజం వారిని ప్రమాదపుఅంచులో నుండి బయటకి తీసుకోరావల్సిన అవసరం ఉందని అనేక సర్వేలు తెలుపుతున్నాయి. వీటి మధ్య 'బల్దేర్‌బండి' కవిత సంకలనం యొక్క ప్రయాణం జరుగుతోంది.

"గిరిజన సమాజాన్ని అర్థం చేసుకుంటే కేవలం గిరిజనులు మాత్రమే అర్థం కారు. ఒక విధంగా చెప్పా లంటే, గిరిజన సమాజం సూక్ష్మ భారతదేశం. సమకాలిక గిరిజన సామాజిక పరివర్తనను అర్థం చేసుకుంటే సమకాలిక భారతసామాజిక పరివర్తన కూడా అర్థమవు తుందని" వాడ్రేవు చినవీరభద్రుడు అభిప్రాయం. కాబట్టి ఈ కోణంలో బంజారాల పై రాసిన ఈ కవిత సంకలం గురించి చూద్దాం.

"మా తండా" కవితలో "మా తండా ఓ పిట్టగూడు/ మా ఇళ్ళు పగిలిన గుడ్లు/ మా బతుకులు/ గాలిలో తేలుతున్న ఈకలు/ సూర్య చంద్రులు/ పొదిగినంత సేపు పొదిగి/ కాలం పెదాల పై మడతల్ని రాజేసి/ ఎగిరి పోతారు/ అద్దాల ఆశల్ని రేకెత్తించి/ మా ముఖాల్ని మాకే చూపిస్తూ/ సడి లేకుండా చేతిబొక్కల్ని విరిచేసి/ రవ్వలా పగిలి గుండెకు గుచ్చుకుంటాయి/ మేకలు ఆవులు/ బర్రెలు గొర్రెలు/ మనసులు/ అన్నీ ఆశలతో/ నదులు అడవుల్ని తవ్వుకుంటాయి/ పోరగాళ్ళంతా/ ఆకాశంలోని సంత్రా గోలీకోసమో/రాత్రి సెక్కర మిఠాయి గోలికోసమో/ రెక్కల్ని గుర్రాల్ని గాలి మీద/ గీస్తుంటారు/ యాడిలంతా/ ఇంటికి కాపులా/ ఓ కన్ను ఇంట్లో/ ఇంకో కన్ను పొలంలో/ తలను ఇంటి బైట పెట్టి/ తమని తాము కాగడాల్లా వెలిగించుకుంటారు/ మా తండా కత వింటూ/ ఇప్ప పూలు మత్తుని కక్కుతూ/ దు:ఖిస్తాయి/ ఆ దు:ఖంలోంచి ఎగిరిన సూర్యుడు/ తండాలో ఓ తుఫాను రేపుతాడు/ తండా అవయవాలన్నీ చెల్లా చెదురైపోతాయి/ పిల్లలు వృద్ధులు తప్పించి ఎవ్వరు ఉండరు/ మళ్ళీ సాయంత్రానికి తండా తండాగా మారుతుంది" అంటూ (బల్దేర్ బండి పుట : 13, 14) తండా జీవితాన్ని చిత్రించాడు.

ఆధునిక కాలంలో మానవుడు వేగంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో పరుగులు పెడుతుంటే, అడవుల్లో, అడవికి దగ్గరగా ఉన్న తండాలు మాత్రము అభివృద్ధి నోచుకోవడం లేదు. రమేష్ పై కవితలో మా తండా ఓ పిట్టగూడు అని ప్రారంభించడంలో అది ఎన్ని రోజులు ఉంటుందో ఎవరికి తెలియదు. కనీసం పిట్టకు కూడా తెలియదు. వాళ్ళు ఉండే ఇండ్లు ఎన్ని రోజులో ఉంటాయో, వారు ఆ ప్రదేశంలో ఎన్ని రోజులు ఉంటారో కూడా వారికి తెలియదు. మనిషి యొక్క అభివృద్ధి గృహాన్ని చూసి నేడు రాస్తున్నారు. కానీ వారికి కనీసం ఇండ్ల లేకపోయినా, వాళ్ళు చాలా అభివృద్ధి చెందారని, చెందుతున్నారని చెబుతున్నారు. ఇది నిజం కాదని 'మా తండా' కవిత ద్వారా నిరూపించాడు రమేష్ కార్తీక్.

ఆనాదిగా లంబాడీలు వారి జీవనోపాధి బల్దేర్‌బండినే. అంటే ఎడ్లబండి. వారు ఎన్నో లక్షల మైళ్ళ వాటి మీద ప్రమాణం చేసి ఉంటారు. ఈ పుస్తకాన్ని సూర్యధనంజయ్ గారు ముందుమాట రాస్తూ " బల్దేర్‌బండి' అంటే ఎడ్ల బండి అని అర్థం. ఈ బల్దేర్‌బండికి తండా జీవనంలో ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఎడ్ల బండ్లతో వారికి ఎంతగా అనుబంధం ఉందంటే, అది లేని వారి జీవితాలను ఊహించలేం.

పూర్వం వారు మొఘులుల పాలనలోనూ, బ్రిటీషు వారు పరిపాలనా కాలంలోనూ సైన్యాలకు ఎడ్లబండ్లలోనే సరుకులను చేరవేసేవారు. అంతేకాదు దక్షిణ భారతదేశంలోను స్వతంత్ర రాజ్యాలైన గజపతి, బహమనీ, విజయ నగర రాజ్యాల పై మొఘులు సైన్యాలు దండేత్తినప్పుడు బంజారాలు కీలకపాత్ర పోషించారు. వారి ఎడ్ల మూపుల పై, ఎడ్ల పైన నిత్యావసరాలను తరలిస్తూ జీవనాన్ని సాగించారు. నాటి నుండి నేటి వరకు కూడా ఎడ్ల బండితో విడదీయరాని అనుబంధం ఉండటంలో ఏ మాత్రం సందేహం లేదు. గత చరిత్రనంతా ఈ బండి మోసుకొచ్చినట్లుంది" (పుట:117) అంటూ అభిప్రాయపడ్డారు.

దేశంలో ఈ అనుభవం ఏవరికీ లేదని చెప్పుకోవచ్చు. సాధారణంగా వారు ఉప్పు వ్యాపారం లేదా ఉప్పుని ఒకప్రాంతం నుండి మరొక ప్రాంతానికి చేరవేయడానికి వాటిని వాడుతుండేవారు. అదే వారి జీవనం బండి అయిపోయింది. అందుకే రమేష్ కార్తీక్ ఇలా అంటాడు.

"ఎన్నెన్ని మాంసపు తెరల్ని పరిచారో/ దారి పొడగునా/ ఎటు చూసిన/ దేహపు రంగుల్ని కప్పుకున్న మట్టి తివాచీలు/ తివాచీలపై వాలిన గాజు రంగులు/ ఎడారి నేలని కొలుస్తూ ఏమి పట్టనట్లుంటాయి/ కాసింత కను మరుగయ్యే దూరంలో/ వేపచెట్టు కింద/ ఓ చక్రాల బండి మూలుగుతూ/ వేపకాయల్ని లెక్కిస్తుంటుంది/రాలే ఆకుల్ని/ పిల్లల చలికాలపు మంట కోసం పోగుచేస్తూ" (పుట: 16) అంటూ వారి ప్రారంభ జీవితాన్ని వివరిస్తాడు. వయస్సు చాలా చిన్నది కవిత్వాన్ని చాలా బరువైన పదాలను వాడడంతో ఎంతో నేర్పుతో కూడిని పని. అది

ఈ కవిత్వంలో సాధించాడు.

'జారేర్ బాటి' కవిత్వంలో " మీరు చెప్తే సమ్మరు గాని/ మా జొన్న రొట్టెలు/ తండాకు రానన్న ప్రతీవాడినీ/ గల్లాపట్టి లాక్కొస్తాయి/ మా రొట్టెదేహం నిండా/ కనబడని పచ్చిదనం/ జీబ్‌లోని తడిని పీల్చుకుని/ నమిలి తినేస్తుంది/ రొట్టెలు పురుడోసుకోవడానికి/ మా అమ్మ, నానమ్మ చేతివేళ్ళతో/ సహజీవనం చేస్తాయి/ వేళ్ళకు, పిండికి మధ్య జరిగే యుద్ధం/ కడుపులోని ఖాళీని వేలివేస్తుంది/ రొట్టెను తాకగానే/ బొగ్గుల దేహమంత బుగ్గలు బుగ్గలుగా చిగురిస్తుంది/ సిగ్గుతో ఎరెపెక్కుతుంది/ రొట్టెకి చుట్టూ నానమ్మ కాల్చి/ కొటుక పెట్టి దిష్టి తీసి/ మంటనోట్లో వేస్తుంది/ రొట్టెలన్నీ/ చాట ఒడిలో కూర్చుని/ కూర ఏంటని అడుగుతాయి/ పచ్చి మిరపకాయల్ని కరకర నములుతూ/ విశ్వమంత రొట్టెల పై సంచరిస్తూ మేము/ రొట్టెల కింద తండాలన్ని మొక్కజొన్న కాడల నీడలో మా జీవితాలు పచ్చగా పైరులైపోతాయి" (పుట: 19) అంటూ తండా ఆహారంలో కీలక పాత్ర వహించిన, వహిస్తున్న రొట్టె గురించి వివరించాడు.

నందిని సిద్దారెడ్డి గారు " కన్నీటిమయమైనప్పుడు ఒడ్డుకు చేర్చే నదిలాంటిది కవిత్వం' అన్నారు. అలానే 'కవిత్వం వేడుక కాదు గాయాల గొంతుక' అన్నారు. ఈ కాలంలో రొట్టెను ఇష్టపడుతున్న వారి సంఖ్య చాలా పెరిగిపోయింది. ఒకప్పుడు తండాకే పరిమితమైన జారెర్‌బాటి (జొన్నరొట్టె) నేడు ప్రపంచ మార్కెట్లో కీలక ఆహారం గా మారిపోయింది.

జొన్నరొట్టె పుట్టింది బంజారాల జీవితాల్లోంచి. అందుకే ఏవరైనా తండాకు వెళ్ళిన ముందుగా అడిగే ఆహారం జారెర్ బాటి (జొన్నరొట్టె) ఉందని. అందుకే జొన్నరొట్టె వారి జీవితంతో మూడివేసుకుంది. దాన్ని తయారు చేసే విధానాన్ని చాలా చక్కగా కవిత్వీకరించాడు రమేష్ కార్తీక్. ఈ కాలంలో వాటిని ప్లాస్టక్ కవర్ సహాయంతో చేస్తున్నారు. పూర్వం ఏ సహాయం లేకుండానే చేతి మీదనే చేసేవారు. అలా చేసే రొట్టె చాలా రుచికరంగా ఉంటుంది. ఈ కాలంలో సున్నితమైన జీవితాలు కాబట్టి అలా తయారుచేయడం కష్టమైన పని. కానీ, కొన్ని ప్రాంతాలలో చేతులో మీదనే చేస్తుంటారు.

'దళ్యార్ హాండి' కవితలో " అప్పుడప్పుడంటాను/ ఎప్పుడూ అంటుంటాను/ హాండి కడుపులో ఉడుకుపాట/ పాడుతుంటుందని/ సముద్రమంత నోరుతో/ మనిషినికూడా అలవోకగా/ తనలోనికి జార్చుకుంటుంది హాండి/హాండిలోని దళ్యా/ తండా దారుల్ని అతిథులతో నింపేస్తుంది/ ఎడ్లబండికి కట్టేసిన ఎడ్లు/పొయ్యివైపు చూస్తూ ఉంటాయి/ కళ్ళ నిండా కోయిలలు/ పెదాల నిండా పండుగలు/ బీదరికం ఒడిలో సేద తీరుతున్న/ హృదయాలు తమ నరాల నిండా/ దళ్యా రుచిని నింపుకుంటాయి/ అప్పట్లో ఇంటికొకటి/ ఇప్పుడు తండాకొకటి/ మారిందేమి లేదు/ కుండలు పోయి బిందెలొచ్చాయి/ దళ్యా పోయి దబ్రోటి ఒచ్చింది/ మారిందేమి లేదు/దళ్యార్ హాండి తప్పా/ దళ్యాని నమ్మిన గోర్ తప్పా" (పుట:38,39) అని అన్నారు.

పై కవితలో ఏమో జొన్న రొట్టె గురించి చిత్రీకరిస్తే, ఇప్పుడు 'దళ్యార్ హాండి' గురించి. దళ్యార్ హాండి అంటే 'గట్క కుండ' అని అర్థం. దళ్యాను బంజారాలు కుండలో వండుకునేవారు. బంజారాలు పూర్వం ప్రతి ఇంట్లో ఆహారం దళ్యార్ హాండిలో తయారుచేసుకునేవారు. కాలానుక్రమంలో అది ప్రతి ఇల్లు పోయి ఇక్కడో అక్కడగా చందనంగా మారింది. దానికి కారణం ఆహారంలో వచ్చిన మార్పు. ఆహారంలో వచ్చిన విప్లవాల మార్పు వల్ల వాటిలో కూడా మార్పు వచ్చింది. అప్పట్లో పల్లెల్లో జొన్నలు, సజ్జలు విరివిగా పంటలు పండేవి. కానీ, నూతన పరిశోధన వల్ల వాటిలో మార్పు వచ్చింది. నూతన వంగడాలు వచ్చాయి. మార్పును రైతులు తొందరగా స్వీకరించడం వల్ల వాటి స్థానంలో ఇప్పుడు వరి పంటను ప్రధానంగా వేయడం, తద్వారా వరి అన్నాన్ని తినడం మొదలుపెట్టారు. వరి అన్నం వచ్చాక దళ్యార్ హాండి పోయి 'దానేర్ హాండి'(అన్నం పాత్ర) వచ్చింది. కానీ మారిందేమి లేదు. పాత సీసలో కొత్త

సారా అన్నట్లు దాని స్థానంలో మరొకటి వచ్చి చేరింది. అందుకే కవి " మారిందేమి లేదు, దళ్యార్ హాండి తప్పా, దళ్యాని నమ్మిన గోర్ తప్పా" అని తన బాధను వ్యక్తం చేశాడు.

మరొక కవిత "నింగి కన్నీళ్ళు కరిగినప్పుడు". ఈ కవితలో " ఎప్పటిలాగే ఆకాశం/ ఎండకి మాడి నల్లబడి నప్పుడు/ రేయి పిట్ట వాలిందనుకున్నాను/ కంటి రెప్ప ఉషోదయాన్ని దులుపుకుని/ చీకటి సర్పాన్ని చుట్టుకునే లోపే/ నింగి కరగడం/ నా ఖాల్డికి అర్థమైంది...అని అంటూనే ' అమ్మ అయ్యా తమ్ముళ్ళు నేను/ అందరం నాలుగు గోడల నడుమ/ మా ఝుక్డి అతికించుకున్న ఇంటి దుప్పటిని కప్పుకున్నాం/ గాలిని కూడా రానియ్యా కుండా ఖాళీలను / మా బట్టలతో పూరించాం/ ఎవరో పిడుగు సుత్తెతో/ మా ఇంటి పై కొడుతున్నారు/ అమ్మ మమ్మల్ని తన కొంగులో కప్పేసింది/ ఇప్పుడు మా నాన్న కూడా మాలో ఒకడే/ మేమిప్పుడు మా అమ్మకు నలుగురం పిల్లలం/ ఏంటో! నింగి కన్నీళ్ళు కరిగినప్పుడు/ మా కన్నీళ్ళతో పాటు/ మా ఇంటోని ప్రతీది కరిగిపోవడం/ వణికిపోవడం ఆకాశాన్ని తిట్టుకోవడం/ జరుగుతూ ఉం టుంది" అని తండా ప్రజల యొక్క వాస్తవిక స్థితిని చెప్పాడు.

నిజానికి తండాల ఉండే లంబాడీల పరిస్థితి పై కవితలో చిత్రీకరించినట్టే ఉంటుంది. గట్టిగా ఈదురుగాలి వస్తే పై కప్పు పైకి ఆకాశంలో తేలియాడుతుటుంది. లోపల ఉన్న వాళ్ళ పరిస్థితి పుటకో గండంగా గడుపు తుంటారు. అందుకే అప్పట్లు ఇందరిమ్మ ఇండ్ల, ఇప్పుడేమో డబుల్ బెడ్‌రూం పేరుతో కొన్ని ఇండ్లు పేద ప్రజలకు అందిన ఇంకా పై కవితలో చెప్పిన ఛాయాలు మాత్రం మనకు కనిపిస్తునే ఉంటాయి. అవి మారేంత వరకు వారి జీవన విధనంలో మార్పు రాదనే భావించాలి.

జ్ఞానపీఠ అవార్డు గ్రహిత ఒక సందర్భంలో "ఎవడిక్కా వాలోయ్, ఓడిన వాడి సంజాయిషీ, వాలుకు కొట్టుకు పోయిన వాడికి లోకం జల సమాధి కడుతుంది. ఒడ్డుకు చేరిన వాడికి లోకం ఒంగి సలామ్ కొడుతుంది" అని అన్నారు. అందుకే వర్షానికో, గాలికో మొదలైన కారణంతో ఏమైనా కానీ వాటిని పట్టించుకునే వ్యక్తి కోసం ఈ బంబారా సమాజం ఎదురుచూస్తోందని కవి అభిప్రాయం.

ఇలా ఈ పుస్తకలో అనేక వైవిధ్యమైన తండా జీవితాన్ని చిత్రించిన కవిత్వంలు చాలానే ఉన్నాయి. అస్తిత్వాన్ని గొంతుక చేసుకొని రాశాడనిపిస్తుంది. మానవుడు తన అస్తిత్వాన్ని మరిచిపోతే జీవితానికే ప్రమాదం ఉంటుంది. వాటిని కాపాడుకోడంలో ప్రయత్నం చేస్తున్నాడని రమేష్ మరోసారి నిరూపించాడు. అందుకు 'బల్దేర్‌బండి' కవిత్వ పుస్తకం ఈ విషయంలో సఫలమైయిందని అనుకుంటు న్నాను. అందుకే జీవితం అన్నది బయట నుండి లోపలికి కాదు, లోపలి నుండి బయటకు వికసించేదిగా ఉండాలని భావించాల్సి అవరసం ఎంతైనా ఉంది.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. అరుంధతీ రాయ్. 2011. ధ్వంసమైన స్వప్నం (మూడు వ్యాసాలు). మలుపు ప్రచురణ.
2. రమేష్ కార్తీక్ నాయక్. 2018. బల్దేర్‌బండి. మోబ్దా ప్రచురణ. జక్రాన్‌పల్లి తండా.
3. డా. సూర్యా ధనంజయ్. 2014. తాంగ్డి (బంజారా సాహిత్య సమాలోచనం. శీతల్ పబ్లికేషన్స్.
4. డా. జరుపుల రమేష్. 2017. వెన్నెలసిరి (ఆదివాసి సాహిత్య వ్యాసాలు) ఆదిత్య ప్రచురణ. ఖమ్మం.

✿✿✿